రాకడ - పోకడ

కె. వి. వై. శాస్త్రి

"కంగ్రాచులేషన్స్, రావుగారూ" అన్నాను హాలులోనుంచే, మాయింటి వేపు వస్తున్న రావుగారినిచూచి.

ఏదో నేనే ప్యాసైనట్టు అభినందిస్తున్నారు." అన్నా రాయన, నా కంగ్రాచులేషన్సు కేనికోసమో అర్థమైపోయి

"అదికాదండీ. "పితృ సమో జ్యేష్ఠ" అన్నారు గదా పెద్దలు. మీవాడు అందులోనూ జ్యేష్ఠుడు, పైగా ఫస్టుక్లాసులో ప్యాసయ్యాడంటే మీకుకాక మరెవ్వరికియ్యాలి కంగ్రాచులేషన్సు!" అన్నాను ఆయనను హుషారు చెయ్యడానికి.

"నిజమే ననుకోండి, అయినా అప్పుడే ఏమయింది? ఇప్పటికి ఇల్లలికినట్టు. పండగంతా ముందరేవుందిగదా? అసలు చిక్కంతా ఇప్పుడే వచ్చింది. ఇంతవరకూ ఏ ఆలోచనా అక్కరలేకుండా సాగిపోయింది వాడి చదువు. ఈ ఇంటరు పూర్తి అయాక దోవలు చీలుతాయిగదా" అని, గొంతు కొంచెము తగ్గించి "అయితే శాస్త్రిగారూ, మనవాణ్ణి ఏ లైనులో పెడదామంటారూ?" అన్నారు రావుగారు నేనొక్కడనే తనకు ఆప్తుడైనట్టూ, నా ఆలోచననే శిరసా వహించేటట్టూనూ.

"మరి ఆ ప్రశ్న వేశారు కనుక, దానికి సమాధానం మనం తేల్చాలి, ముందర కొంచెం కాఫీ సేవిద్దాం. ఆ తిరువాత ఆలోచన పాదరసం లాగా పరుగెట్టుతుంది." అన్నాను నేను, నా మాటలు లోపలికి వినిపించి శ్రీమతి కాఫీ పంపించాలనే ఉద్దేశంతో.

రామారావుగారికి యీ సందర్భంలో ఆ ఆనందం ఆ ఉత్సాహం కలగడం సహజమేనని ఒప్పుకోవాలి కుర్రాడు ప్రసాదు పుట్టినప్పటినుంచీ వాడి భవిష్యత్తునుగురించి ఆయన కలలు కంటూనే ఉన్నాడు. మావాడు నాలాగ తాలూకా గుమాస్తా పని చెయ్యకూడదు. నేను పడ్డట్టు గావాడు నీచెతి మాటలుపడకూడదనుకోను" అనేది అతడు తన భార్యతో చేసే స్టాక్ జోక్. కొడుకు ఒక్కొక్క క్లాసే గెంటుకొస్తూంటే ఆయన ఆశలు కూడా క్రమంగా సిరస్వరూపం తాల్చినవి. తాను యెన్ని కష్టాలు పడ్డా సరే, ప్రసాదును పైచదువుకు పంపించాలి. ఆతరువాత వాడు ఏ డాక్టరో ఇంజనీరో అయితే మిగతా కుర్రాళ్ల పూచీ తనకేమీ అక్కరలేకుండా సంసారాన్ని వాడే ఆదుకుంటాడు. తాను రిటైరయిహాయిగా మనమళ్ళని ఎత్తుకుంటూ రోజులు గడిపెయ్యవచ్చు" ఇవీ అతని ఆలోచనలు.

నిన్న మాటవరసకి సలహా అడిగారే కాని, ఇంటరులో ప్రసాదుకి బె. పి. సి. గ్రూపులో సీటు సంపాదించినప్పుడే ఆయన ప్లాను మాకందరికీ తెలిసిపోయింది. అంతవరకూ ఇంజనీరింగు మీదే దృష్టి ఉన్నా, క్రమంగా దానిమీద మోజు తగ్గి, డాక్టరీయే అటు ఉద్యోగానికీ, యిటు ప్రైవేటు ప్రాక్టీసుకి తగినదనీ, ప్రసాదు డాక్టరే కావాలనీ, ఆయన అప్పుడప్పుడనడం, మేము ఊకొట్టడం కూడా కద్దు.

'కాఫీ కాలే' మా సంప్రదింపుల పర్యవసానం ఏమిటంటే: ప్రసాదును డాక్టరీకే పంపాలి. విశాఖపట్టణం కంటే కూడా మద్రాసయితే విద్యా సౌకర్యాలు బాగుంటాయి. కనుక తనకు ఇంటిదగ్గర కవమయినా, మద్రాసు మెడికలు కాలేజీకే పంపించాలి.

భగవదనుగ్రహంవల్ల సీటు కూడా ప్రత్యేక రికమెండేషన్లు అట్టే అక్కరలేకుండానే లభ్యమయింది. కాలేజీ తెరవడం, ఇక్కడ ట్రాన్స్ఫరు సర్టిఫికేటు తీసుకోవడం, పిల్లవాడి పొరుగూరి మకాముకు కావలసిన సరంజాము చేకూర్చడం, బట్టలు కుట్టించడం, మద్రాసుపరిచితులను గురించి తెలిసినవాళ్ళ నందరినీ వాకబుచెయ్యడం, ఈ హడావుడితో పాపంరామారావుగారికి తీరికే లేకుండాపోయింది. ప్రసాదును మద్రాసుకు పంపించవలసినరోజు ఇట్టే వచ్చేసింది.

కొత్తచోటులో, అందులో చెన్నపట్టణంలాంటి బస్తీలో ఎల్లా మెలకువగా ఉండాలో, స్నేహితుల్ని ఎంచుకోవడంలో ఎల్లా జాగ్రత్తపడాలో-ఇలాగ తనకు తోచిన సలహాలన్నీ చెప్పారు రామారావుగారు. అవన్నీ మద్రాసు మహానగర సందర్శన కుతూహలంలో ఉన్న ప్రసాదు సావధానంగా విన్నాడా లేదా అన్నది వేరే సంగతి. "నాయన ఎన్నడూ పొరుగింట భోజనం చేసి ఎరగడు. ఆ ఉప్పూ కారంలేని అరవ హోటళ్లలో అన్నం ఏమి సహిస్తుంద'ని తల్లివాపోయింది. తను చెయ్యగలిగిందంతే నన్నట్టు బలవంతం మీద' ప్రసాదు సామానుల లిస్టులో అవకాయజాడీ, కందిపొడుం డబ్బా చేర్పించింది. "అన్నయ్యా, మద్రాసునించి నాకు ఏం తెచ్చిపెడతావురా? కళ్ళుతిప్పే బొమ్మ మరిచిపోకేం:" అంటూ ప్రసాదు చెల్లెలు రమ, ఏడేళ్లది ఆరోజల్లా తన కోరికలు ఏకరువు పెడుతూ నేవుంది. నాలుగో క్లాసు చదువుతున్న సోము తనకు కావలసిన రంగుల ప్రకేయన్ పెట్టె, రంగుల బొమ్మల కథల పుస్తకాలూ, రెండు వైపులా పాళీలుండే కలమూ, ఇత్యాదులన్నీ ఒక కాగితంమీద లిస్టువ్రాసి, ఆ కాగితం ప్రసాదు పర్సులో స్వయంగా పెట్టాడు. పెద్దలకు నమస్కారాలతోటి, చిన్నలకు ముద్దులతోటి సెలవు చెప్పి ప్రసాదు బయలుదేరాడు.

రావుగారికి మానసికంగా చాలా సంతృప్తి కలిగించిన యీ విషయం, ఆర్థి

★ చాతుర్యం ★

కదా? నువ్వు నాకివ్వాల్సినవి వర్తి మట్టి రూపాయిలే" అన్నాడు వీరేశం.

"అరి పిడుగా! యెంత గొప్ప నాటక మాడావు?"అంటూ ముక్కుమీద వేలువేసుకున్నారు స్నేహితులంతా.

కనకయ్య దుఃఖాన్నంతా క్షణంలో మర్చిపోయి పొంగుకొస్తున్న ఆనందంతో వీరేశాన్ని కౌగలించుకున్నాడు. "వీరేశం! నీ చాతుర్యం మరెప్పుడూ చూపించబోకు" నవ్వుతూ అన్నాడు కనకయ్య. అంతా ఒక్క పెట్టున నవ్వారు.

(బెంగాల్‌లో చెప్పుకునేకథ)

★ రాకడ - పోకడ ★

కంగా మట్టుకు చాలా శ్రమ తెచ్చిపెట్టింది. నలుగురు పిల్లలు, చాలీచాలని జీతం, పైవక ఆసరా తక్కువ. ఈ పరిస్థితులలో కొడుకును ఎమ్. బి. బి. ఎస్. లో చేర్చి నెగడం అంటే తనబోటివాడికి కఠినపరీక్ష వంటిదే. అయినా రావుగారు వెనుదీయలేదు. లాబొరేటరీకి అనీ, సైన్సు పరికరాలకు అనీ, స్పెషల్ డ్రెస్‌కి అనీ ఏవో అవసరాలకు డబ్బు కావలసివస్తూనే ఉంది. రావుగారు పంపుతూనే ఉన్నారు. ఒకసారి గాబోలు ఉత్తరం రాగానే సొమ్ము పంపడానికి వీలులేక పదిరోజులు ఆలస్యంచేశారు రావుగారు. దానితో అక్కడ ప్రసాదు తల్లక్రిందులై పోవడం, సమయానికి తన అవసరం తీర్చలేదన్న కోపంతో మౌనాస్త్రప్రయోగం చెయ్యడం జరిగాయి. పట్నంనించి అబ్బాయి క్షేమం తెలియక కంగారుపడి రావుగారు వారంరోజులు తల్లడిల్లిపోయారు. చివరకు ఒకాయన మద్రాసు వెళ్లుతూంటే ఆయనను ప్రసాదు క్షేమం కనుక్కురమ్మని బ్రతిమాలారు. ఆయనవచ్చి కుర్రాడు నిక్షేపంగా ఫస్టులైన్ బీచ్‌లో షికార్లు కొడుతూ కనిపించాడని చెప్పాక కుదుటపడింది రావుగారి మనస్సు.

మూడు నెలలు పోయాక సెలవులకు ఇంటికి వచ్చాడు ప్రసాదు. ఆ రోజు వాళ్ల యింటికి పర్వదినం. అన్నాయి వస్తాడని రమా, సోమూ ప్రొద్దుటినించీ తయారయి సేషనుకు మేమూ వస్తామని పట్టుబట్టారు. బడినుంచి తిరిగి వచ్చేటప్పటికి అన్నయ్య ఇంటికి వచ్చేసి వాళ్లని షికారుకు తీసుకు వెళ్లుతాడని నచ్చజెప్పి రావుగారు వాళ్లని బడికి పంపించారు.

ప్రసాదు వచ్చాడు. తల్లి వాకిట్లో నిలబడి కళ్లు చేటలంత చేసుకొని, అబ్బాయి రాగానే దిష్టితీసి లోపలికి తీసుకొని వెళ్లింది. "ఇదేమిటే వట్టి మాఘనమ్మకోలూ అయ్యావూ" అంటూ లోపలికి వెళ్లాడు ప్రసాదు. కాస్సేపు మద్రాసు విశేషాలు మాట్లాడుకున్నాక తండ్రికొడుకులు భోజనానికి లేచారు. హోటలుభోజనం సరిపడక పోవడంవల్లా, కాలేజీకి దూరమవడంచేతా, లాడ్జి వదిలేసి హాస్టలులో చేరానని చెప్పాడు ప్రసాదు. దీని అర్థం రావుగారికి తెలుసు—తాను ఇదివరకు పంపిస్తున్న మొత్తానికి సుమారు రెట్టింపు ఇకముందు పంపవలసి వస్తుందని. అయినా ఆయన పైకి ధీమాగా "పరవాలేదులేరా, నువ్వక్కడ కష్టపడకుండా ఉంటే ఇంటి దగ్గర మేము ఎలాగో ఒకలాగు గడుపుకుంటాం" అన్నాడు.

భోజనం తిన్నగా చెయ్యనే లేదు ప్రసాదు. సాంబారు ఇడ్లీల సంస్కారంలో తలమునకలైన కారణాన, అచ్చతెనుగు భోజనానికి అన్నీ వంకలే పెట్టాడు. ఈ బడీ ఉప్పు కారా లేమిటన్నాడు. అతనిమాటలు వింటూ తల్లి విస్తుపోతూ నుంచున్నది.

రమా, సోమూ బిలబిల్లాడుతూ స్కూలునుంచి తిన్నగా ఇంటికి ఒక్కటే పరుగులో వచ్చేశారు. వస్తూనే 'అన్నయ్య వచ్చాడు' అంటూ ఇద్దరూ ప్రసాదుని చుట్టేశారు. అప్పుడే పైజామా పంట్లాము ధరించి విహారార్థము బయలుదేరాడు ప్రసాదు. వీళ్లిద్దరూ తనకాళ్లను చుట్టేసుకోడంతో అతనికి మహా కోపం వచ్చేసింది. "ఉండండ్రా, ఆ బట్టలూ మీరూనూ. నా పాంట్ మాపేశారు" అని కేకేశాడు. వాళ్లిద్దరూ బిత్తరపోయి తమబట్టలకేసీ అన్నయ్యబట్టలకేసీ చూశారు. నిజమే, అన్నయ్య బట్టలముందు తమవి బాగా మాసినవే. సోమూ నిక్కరుకు చిన్న చిరుగుకూడా ఉంది. అన్నగారి ఈ మాటలతో హడలిపోయి వాళ్లు తిన్నగా లోపలికి పోయారు. షికారుకు బయలుదేరాడు ప్రసాదు.

తనకు పరిచయమున్న పెద్ద మనుష్యుల దగ్గరకు ప్రసాదును తీసుకు వెళ్ళడం, వాళ్లతో మావాడు మద్రాసులో డాక్టరుకోర్సు చదువుతున్నాడని చెప్పడం, రావుగారికి సరదా. కాని ఆ పనంటే ప్రసాదుకు చిరాకు. దానికి ముఖ్యకారణం తనతండ్రి ఎప్పుడూ ఆమాసిన ఒక్క కోటుతోనే అందరిదగ్గరకూ వెళ్లుతాడని. అందుచేత ఆయనతో కూడా తాను వెళ్ళితే తనకు చిన్నతనంగా ఉంటుందట. ఇది పెద్దదగ్గర పైకి అనకపోయినా, తన బాల్యస్నేహితులతో అనడం, నేను వినడం తటస్థించింది.

ఒక రోజున మా యింటికి వచ్చాడు ప్రసాదు. సెలవుల్లో తనకిక్కడేమీ తోచటంలేదనీ, ఈ ఊళ్ళో తనకి ఉజ్జీ అయిన టేబుల్ టెన్నిస్ ప్లేయరే కనబడటంలేదనీ, మద్రాసులో జరుగుతూన్న టూర్నమెంట్సు మిస్ అవవలసి వచ్చిందనీ, ఈవూళ్ళో వినోదాలు అనేవే ఏవీ లేవనీ ఏమేమో చెప్పాడు. నన్నుకూడా మా ఊళ్ళోని అనాగరికుల క్రింద జమకట్టుతాడేమోనని అతనితో వాదనకు దిగకుండా విని ఊరుకున్నాను.

సెలవులు పదిహేనురోజులూ గడిచినై. వెళ్ళేనాటికి కావలసిన పైకం రావుగారు ఎలా జమచెయ్యగలిగాడో బ్రహ్మకెఱుక. పొదుపుగా ఖర్చు చెయ్యమని చెప్పితే ఏమి చిన్నబుచ్చుకుంటాడోనని ఆ విషయం ప్రసాదుతో చెప్పడానికి జంకాడు. వెళ్ళేటప్పుడు రిక్షాలో ఇద్దరూ కూర్చున్నప్పుడు చూచాయగా అన్నాడు. "నాయనా, ప్రసాదూ, నీకు లెక్క ఎందుకైనా కావలసివస్తే కాస్త వారంపదిరోజులు ముందుగా వ్రాస్తావుకదూ. వ్యవధిలేకుండా జమచెయ్యడం కష్టమని నీకూ తెలుసుకదా" అని. కాని యీ మాటలకే కోపము వచ్చినంత పని అయింది ప్రసాదుకు. "నేనవసరంగా నిన్నేమీ బాధపెట్టడంలేదు నాన్నా. ఆ మాటకొస్తే మా కాలేజీలో క్లాసేనొక్కడనే పులెక్ పాంటు ఒక్కటైనా లేకుండా కాలక్షేపం చేస్తున్నవాణ్ణి." అన్నాడు. పులెక్ పాంటుకీ మద్రాసు శీతోష్ణస్థితికీ ఏమి సంబంధమో ఊహించుకోలేకపోయినా, ప్రయాణసమయంలో ఈ సంభాషణ నింక పొడిగించదలుచుకోలేదు రావుగారు.

నానాటికి అధికమవుతున్న ఖర్చు భరించడానికి మార్గాలు వెదికి రామారావుగారు చివరకొక నిర్ణయానికి వచ్చారు. గోవింద సేటుతో మాటాడి తన ఆఫీసు పని అయ్యాక ఒకగంట అతని ఎకౌంట్సు వ్రాసిపెట్టేటట్టూ నెలకి ఓ యాభైరూపాయలు అతనిచ్చేటట్టూ ఏర్పాటు చేసుకున్నారు. దానితో మనస్సు కొంత కుదుటబడింది, కాని యీ ఏర్పాటు మొదట అనుకున్నంత సులభంగా కనబడలేదు. తనకో, నలభైఏళ్లు దాటాయి. ఆఫీసునుంచి యివతల పడేటప్పటికే తన వంట్లో శక్తి బయట ప్రపంచంలో సూర్యుడూ అస్తమించడం జరిగేది. అప్పుడు బయలుదేరి సేటు కొట్టుకి నడిచివెళ్ళడం, ఆ గుయ్యారంలో, ఉక్కపోతలో గంటన్నరసేపు ఎకౌంట్లు వ్రాయడం అయ్యేసరికి దరిదాపు 8 గంటలు కావచ్చేది. నాన్నగారు ఇంకా రాలేదని చూసి చూసి పిల్లలు నిద్రపోయేవారు. ఇంటికివచ్చి కాసిన్ని మెతుకులు నోట్లో వేసుకు నేసరికి మర్నాడు చెయ్యవలసిన పనులూ, బకాయిపడ్డ ఆఫీసు కాగితాలూ, జ్ఞాపకానికి వచ్చి ఆ ఆలోచనలతోటే మంచంమీద వ్రాలి నిద్రపోయేవాడు. ఈ దినచర్య ప్రభావం శరీరంమీద స్పష్టంగా కనబడటానికి ఆట్టే రోజులు పట్టలేదు. రెండు నెలలిట్లా చేసేటప్పటికి మనిషి చిక్కి సగమైనాడు. చూసినవాళ్లు "ఏమండీ రావుగారూ, ఇల్లా ఉన్నారు? ఈ మధ్యన జబ్బుపడ్డారా" అని అడిగేవారు. ఏదో ఒకటి చెప్పి తప్పించుకునేవాడు.

హాస్టలులో చేరాక ప్రసాదు జీవితంలోకి ఒక క్రొత్త వ్యక్తి ప్రవేశించాడు. అతను హాసలు ప్రక్కనే కాపురముంటున్న భాస్కరం. భాస్కరంకూడా మెడికలు కాలేజి విద్యార్థే. ప్రసాదుకంటే ఒకయేడు సీనియరు భాస్కరానికి టేబుల్ టెన్నిస్ అంటే మహాసరదా. ప్రసాదు ఆ ఆటలో మంచి నేర్పు సంపాదించాడు ఇంట

రులో ఉన్నప్పటే. ఇప్పుడతను మద్రాసులో ఛాంపియన్ ప్లేయర్లలో ఒకడయి కూర్చున్నాడు. ఈ విషయం భాస్కరం ప్రసాదుల మైత్రికి ముఖ్య కారణమైంది.

జీవితపు విషమసమస్యలు, ఆర్థిక దురవస్థలు ఎంతమాత్రం చవిచూడ నవసరంలేని పరిస్థితి భాస్కరానిది. వాళ్లతండ్రి అడ్వకేటువృత్తిలో ఎంతో గడించాడు. ఇంకా గడిస్తున్నాడు. కొడుకును ఎంతో ప్రేమతో చూచుకుంటాడు. అతని టేబిల్ టెన్నిస్ సరదా కనిపెట్టి వాళ్ల హాలులోనే చక్కని టేబుల్ ఏర్పాటుచేసి మంచి ఆటగాళ్లని పిలిపించి విందులు చేస్తూ ఉంటాడు. భాస్కరంద్వారా ప్రసాదుకు వాళ్ల నాన్నగారితో కూడా పరిచయమైంది.

భాస్కరం కుటుంబంతో తనకు పరిచయం కావడం మహాద్భుతం అనుకున్నాడు ప్రసాదు. తనహోదా ఒక్కసారిగా పెరిగిపోయినట్టనిపించిందతనికి. అందులోనూ భాస్కరం కూడా తన స్నేహాన్ని బాగా వాంఛించడం అతనికి మరీ ఉత్సాహాన్నిచ్చింది. కాని వచ్చిన చిక్కల్లా తను వాళ్లతో ఆహార విహారాలలో సరితూగగలడా అనే. ప్రసాదు మనస్తత్వం ప్రకారం అటువంటి ధనికుల స్నేహాన్ని ఎలాగైనాసరే నిలబెట్టుకుని తీరాలి. వాళ్లతో తనూ ఏవిధంగానైనాసరి తూగాలి. దీనికోసం అతడు రకరకాల అబద్ధాలు ఆడవలసివచ్చేది. తనకు ఆస్తిచాలానే ఉందనీ, ఉన్న ఊరు వదలలేక విలాసార్థము వాళ్ల నాన్నగారు గుమాస్తాఉద్యోగం చేస్తున్నారనీ చెప్పేవాడు. అవతలవాళ్లు ఈవిషయాలు ఆట్టే పట్టించుకునేవాళ్లు కాకపోవడంచేత ఇతడు ఏం చెప్పినా సరిపోయేది.

టేబిల్ టెన్నిస్ ద్వారా భాస్కరం ప్రసాదుల మైత్రి దినదినప్రవర్ధమానమైంది కాలేజి వదలగానే యిద్దరూ భాస్కరం ఇంటికివచ్చి టీ త్రాగడం, ప్రసాదు భాస్కరానికి ప్రాక్టీసు ఇవ్వడం, తదనంతరం ఇద్దరూ కలిసి స్పిన్ సర్వీసుని ఎల్లా మీట్ కావాలో బ్యాక్ హాండ్ షాట్ కి సరియైన పొజిషన్ ఏమిటో ఇత్యాదివిషయాలు చర్చించుకుంటూ క్లబ్‌కో షికారుకో వెళ్లడం ప్రసాదు దినచర్యలో ముఖ్యవిషయాలైనాయి.

“అసమానులమధ్య మైత్రిఅయితే వారిలో తక్కువతరహా వారికన్నీ ఇబ్బందులే” అన్నాడు గోల్డుస్మిత్. ప్రసాదు తరుచు అటువంటి పరిస్థితుల్లో నేపడేవాడు. ఇద్దరూ కలిసే సినిమాలకూ, ఎగ్జిబిషన్ మాచెస్‌కూ వెళ్ళేవారు. ఎప్పుడూ భాస్కరం ఖర్చుతోనే తాను వెళ్లడం తనకే చిన్నతనం వేసి మధ్య మధ్య తానే అతనికి ఖర్చు చెయ్యవలసివచ్చేది. భాస్కరానికి ఎంతో సామాన్యంగా కనబడే ఖర్చు యితని బడ్జెట్టును తలక్రిందులు చెయ్యగలిగినంతదిగా ఉంటేది. ఇటి పరిస్థితుల్లో అతడు ఎక్కువ డబ్బు కావాలని మాటిమాటికీ తండ్రికి వ్రాయక పాపం ఏం చేస్తాడు?

నిజానికి ఇప్పుడు రావుగారికి ప్రసాదు వ్రాసే ఉత్తరాలన్నింటికీ ఆదిమధ్యాంతాలు ఒకటే. తను కులాసాగానే ఉంటున్నాననీ మొదలు ఈ నెల ఏవో ప్రత్యేక ఖర్చులు వచ్చినవని వివరణ. కనుక గతిసారికంటె ఎక్కువ మొత్తం పంపవలసి ఉంటుందని ముగింపు. రావుగారికి ప్రసాదు చదువును గురించి మోజు తగ్గిపోయిందనలేము గాని, ఇదివరకున్న ఉత్సాహం కనబడటం లేదని గ్రహించవచ్చు. సేటుదగ్గర అడ్వాన్సుగా పుచ్చుకున్న మొత్తమే యిప్పటికి 300 ఉన్నది. అయినా మంచివాడు గనుక అడగగానే లేదనకుండా యిస్తూ “అబ్బాయి చదువుకోసం అడుగుతున్నారు గాని దుబారా ఖర్చుకి కాదుగదా. పర్వాలేదు. తీసుకు వెళ్లండి” అనేవాడు. కాని తనకుమాత్రం అనిపించేది, యీమూడు వందలూ తీర్చడమంటే ఈ సాయంకాలపు చాకిరీ యింకా ఆరునెల్లు చెయ్యాలికదా అని.

మార్చినెల దగిరకి వచ్చింది. దురదృష్టవశాత్తు రావుగారికి వంట్లో నలత ప్రవేశించింది. అధిక ప్రయాసవలన ఆయనకు గుండెదడ ప్రారంభమయింది. డాక్టరు దగ్గరకు వెళ్ళితే ఆయన రెస్టు కావాలని సలహా యిచ్చాడు. కాని ఆ రెస్టు ఎల్లా వస్తుంది? సాయంత్రం గోవిందసేటు దగ్గర పనిచెయ్యకపోతే ఆ మొత్తె ఎలాగ వస్తుంది? అదివస్తున్నా తాను నెగ్గే ఎత్తు కనబడటం లేదే. ఆపని మానేస్తే యింక చెప్పేదేమిటి? అబ్బాయికి సెలవులు దగిరకి వచ్చాయిగదా, ఏప్రిలు వరకూ యీడిస్తే ఆ తరువాత రెండు నెలలు రెస్టు తీసుకుందామని నిర్ణయానికి వచ్చాడు చివరికి.

కాని ఆ మర్నాడే ప్రసాదు దగ్గరనుంచి పిడుగులాటి ఉత్తరము వచ్చింది. వాళ్ళ కాలేజీవాళ్లు సెలవులలో ఎక్స్‌కర్షన్‌కు వెళ్ళుతారట దక్షిణ హిందూదేశమంతా తిరిగి, బొంబాయి వెళ్ళి అక్కడఉన్న హాస్పిటల్సు దర్శించి, అక్కడనుంచి అజంతా, ఎల్లోరాలు చూసుకుని హైదరాబాదు మీదుగా తిరిగి వస్తారట. కనుక తాను సెలవులివ్వగానే యింటికి రావడానికి వీలుండదనీ, వెంటనే ఖర్చులకుగాను కనీసం రెండువందలు పంపవలసిందని వ్రాశాడు.

అంతకు వారం రోజులకు ముందే హాస్టలు బిల్లు కోసం ఎనభై పంపడంచేత రావుగారికి ఏం చెయ్యాలో తోచింది గాదు. తనను తానే నిందించుకున్నాడు పాపం ఆయన. చాలీచాలని రాబడితో కొడుకును పెద్ద చదువులో దింపి అతని అవసరాలకు సరదాలకు అడ్డువస్తున్నానేమోనని ఒకసారి నొచ్చుకుంటాడు. మళ్ళీ ఒకసారి, కొడుకు మాత్రం కొంచెం తనపరిస్థితి గమనించవద్దా అనుకుంటాడు. ఇప్పుడు ఒక్కసారి రెండు వందలు ఎక్కడనించి తేవడం? గోవింద సేటుని అడిగాడు ఆ సాయంత్రమే. కాని అతడు మొండి చెయ్యి చూపించాడు. చిన్నప్పటి నుంచీ గారాబంగా పెంచిన ప్రసాదుకు డబ్బులేదని తెగించి వ్రాయలేకపోయాడు పాపం రావుగారు.

ఆ రాత్రి రావుగారికి జ్వరము వచ్చింది. రావడంలోనూ ఉద్ధృతంగా 104 డిగ్రీలతో వచ్చింది. రావుగారి భార్య చాలా ఖంగారుపడింది. మర్నాడు ఎలాగో ఒకలాగు ముప్పై రూపాయలు జమచేసి ప్రసాదు పేర పంపించిందావిడ. టెలిగ్రాం మని యార్డరులో “లెటర్ ఫాలోస్” అని మాత్రమే వ్రాయిం

తాడితల తన్నిన వాడితల తన్నిన

క్రాస్ ఎగ్జామినేషన్‌లో అసాధ్యుడని పేరుపొందిన న్యాయవాది ప్రతివాదిని అడిగాడు:

“నీకు పెళ్ళయిందా?”

“ఆ”

“ఎవరితో?”

“మామూలుగానే, ఆడదానితోనే,” అని ప్రతివాది తల తిక్కగా సమాధానం చెప్పాడు.

న్యాయవాది నవ్వుతూ “అలాగా? మగవాళ్ళనికూడ పెళ్ళిచేసుకునే వాళ్లుంటారేమిటి?” అన్నాడు.

“ఎందుకు లేరు, ఉంటారు”

“ఒక్క ఉదాహరణ చెప్పు చూద్దాం.”

“మా చెల్లెలు” అని ప్రతివాది సమాధానం.



'కళోదయ' వారు ఇటీవల మద్రాసు సౌందర్య మహల్‌లో ప్రదర్శించిన పునర్జన్మ నాటకంలో నాయికగా నటించిన శ్రీమతి కృపజ్యోతి

రాకడ - పోకడ

చింది. విడిగా తానొక ఉత్తరం వ్రాసింది అందులో తండ్రిగారి పరిస్థితి చూచాయగా తెలియజేస్తూ ప్రస్తుతం ఎక్కువ సంపాదానికి వీలు పడలేదనీ త్వరగా యింటికి వచ్చి ఆ తరవాత అవసరమైతే అక్కడనుంచే ఎక్స్‌కర్షన్‌కి వెళ్లవచ్చునని సానునయంగా వివరించింది

మద్రాసులో ప్రసాదు పరిస్థితి వేరు. అసలు సంగతి ఏమిటంటే వాళ్ళ కాలేజీ వాళ్లు ఎక్స్‌కర్షన్ ఏదీ ఏర్పాటు చెయ్యనే లేదు. భాస్కరమే అతనితో "ఎండాకాలము బెంగుళూరులో గడిపి వద్దామా" అని "సరే, దానికేం" అన్నాడు ప్రసాదు ధీమాగా. కాని ఖర్చు సంగతో? తన ఖర్చులు కొన్ని భాస్కరమే భరిస్తాడని తెలుసును గాని, దర్జాకి లోటు రాకుండా తను కూడా ప్రవర్తించాలి కదా! అందుచేత ఎక్స్‌కర్షన్ ఒకటి కల్పించి డబ్బుకోసం ఇంటికి వ్రాశాడు ప్రసాదు. తాము వెళ్లదామనుకున్న రోజు దగ్గరకు వచ్చేస్తోంది మనియార్డరు కోసం ఎదురు చూస్తున్నాడు ప్రసాదు

కాని అయిదు రోజులు పోయాక 80 రూపాయల మనియార్డరు రావడం చూచి మండి పడ్డాడు ప్రసాదు. తనను బొత్తిగా పసివాడి క్రింద కట్టేశాడన్న మాట తండ్రి! ఆ కోపంలో మనియార్డరు కూపన్ కూడా చదవకుండా దాన్ని తిరగగొట్టేశాడు. ఆ మరునాడే తాము బయలుదేరవలసిన రోజు. వచ్చిన మనియార్డరును తిరిగి పంపించేశాడే గాని మరి డబ్బు సంగతి యెలాగు? చివరకు, హాస్టలు బిల్లు కట్టడం మానేసి ఆ డబ్బు తనతో తీసుకు వెళ్ళి తరవాత సంగతి నెమ్మదిగా ఆలోచించవచ్చుననుకొన్నాడు. మరునటిరోజున భాస్కరం, తనూ కలిసి బెంగుళూరు బయలు దేరారు

మనియార్డరు తిరిగి వచ్చేసరికి ఇంట్లో వాళ్లంతా కంగారు పడ్డారు. ఆనాడు రావు గారికి జ్వరం మరీ హెచ్చుగా ఉన్నది. ఇంట్లో వాళ్ళు తెలియనివ్వకూడదను కున్నా, మనియార్డరు తిరిగివచ్చిన సంగతి తెలిసింది ఆయనకు "గోవిందసేటుకి చీటీ రాస్తాను. వెంటనే వాడికి కావలసిన డబ్బు తీసుకుని పంపండి" అంటూ మంచంమీద నించి లేవబోయారు రావుగారు. అతికష్టం మీద ఆయనను లేవనీయకుండా ఆపుచేసి, తాము ఎలాగైనా డబ్బు సమకూర్చి పంపుతామని హామీ యిచ్చారు ఇంట్లోవాళ్ళు, పొరుగువాళ్ళును

ఆ సాయంత్రానికి రావుగారికి పరాకు మాటలు ప్రారంభమైనాయి "ప్రసాదు ఇంకా రాలేదూ? డబ్బుకేం ఫరవాలేదురా ప్రసాదూ సేటుజీకి ఇప్పుడే చీటీ రాశానులే ఆ వూళ్ళన్నీ వెళ్ళే యిక్కడికి రారా అంతవరకూ నేనెక్కడికీ పోనులే" అంటూ వెఱ్ఱిగా మాటాడడం మొదలుపెట్టాడు.

రావుగారి భార్యకు భయంవేసింది నేను వాళ్లయింటికి వెళ్ళేటప్పటికి ఆవిడ నన్ను చూసి దుఃఖంపట్టలేక బావురుమంది ప్రసాదును గురించి పలవరింతలతో, ఈ లోకంలో నే ఉన్నట్టులేరు రావుగారి ధోరణిచూస్తే. వెంటనే బయలుదేరి సేటుదగ్గరికి వెళ్ళి ఆయన అవస్థచెప్పి వందరూపాయలు తెచ్చాను తెచ్చి ప్రసాదు హాస్టలు అడ్రసుకు టెలిగ్రాం మనియార్డరు చేస్తూ టెలిగ్రాంలో తండ్రిగారికి బాగా జబ్బుగా ఉందనీ, వెంటనే బయలుదేరి రావలసిందనీ కూడా చేర్చాను.

మనియార్డరు హాస్టలుకి చేరింది కాని ప్రసాదు అప్పటికే బెంగుళూరు చేరాడు. మనియార్డరును భాస్కరంగారింటికి పంపించారు వార్డెన్‌గారు ప్రసాదు ఆచోకీ అక్కడ తప్పక తెలుస్తుందనే ఉద్దేశంతో. భాస్కరం తండ్రి వెంటనే దాన్ని బెంగుళూరుకు రీడైరక్టు చేశారు.

బెంగుళూరు వెళ్ళిన నాలుగోరోజుకి మనియార్డరు ప్రసాదుకు అందింది డబ్బు వచ్చినందుకు సంతోషించడానికి లేకుండా టెలిగ్రాంలో విషయాలు అడ్డుపడ్డాయి. ప్రసాదు మొదట విసుక్కున్నాడు తనను ఎక్స్‌కర్షన్‌కి వెళ్లకుండా చెయ్యడానికి ఇదొకవంక గాబోలు ననిపించిందతనికి. చివరకు ఇంటికి వెళ్లడానికే నిశ్చయించుకున్నాడు తండ్రి వంట్లో జబ్బుమాట నిజం కాకపోతే ఇంటినుంచి స్వయంగా కొంత డబ్బు తీసుకురావచ్చును, పైబట్టి—అనుకున్నాడు ప్రసాదు భాస్కరాన్ని కూడా తమ ఊరు రమ్మన్నాడు ఇద్దరూ బయలు దేరారు ఆ సాయంత్రమే

రావుగారికి పలవరింతలు ఎక్కువయ్యాయి పగలూ రాత్రీ కూడా తలక్రింద ఐస్ పెట్టిస్తున్నాడు డాక్టరు రికాలోనించి దిగి త్వరగా రావుగారి గదిలోకి వచ్చాడు ప్రసాదు. ప్రతిఒక్కరూ ఊపిరి బిగపట్టుకుని అతనితో కూడా వచ్చారు "ప్రసాదు వచ్చాడండీ, ఇదుగో" అంది అతని తల్లి రావుగారిచ్చిన సమాధానం ఇది.

"ప్రసాదు ఇంకా రాలేదూ? ఉండు నేనే వెళ్తాను వాడికోసం"

అంతే ఆ మరుక్షణమే రావుగారు బయలుదేరిపోయారు మహాప్రస్థానానికి ★

విక్రమార్కుడి 'మార్కు' వాడు

ఉద్యోగంకోసం వచ్చిన కార్మికుణ్ణి మేనేజరు ఇంటర్వ్యూ చేస్తూ ఇలా అడిగాడు:

"నీ వయస్సు"

"నలభైసార్."

"ఎంతకాలంనుంచి పని చేస్తున్నావు?"

"యాభైఏళ్ళు సార్."

"అదేమిటి? నీ వయస్సు నలభయ్యేగా?"

"మిగతాది ఓవర్ టైమండి."

'దివినుండి భువికి'

సంపాదకుడు ఆఫీసులో కూర్చుని ఏదో వ్రాసుకుంటూండగా టెలిఫోను మోగింది. అవతలి వ్యక్తి చాలా కోపంగా "ఏమండీ, నేను చచ్చిపోయానని మీరు పత్రికలో వేశారే?" అని అడిగాడు

"అలాగా. ఇప్పుడు ఎక్కణ్ణించి మాట్లాడుతున్నారు మీరు?" అని సంపాదకుడు అడిగాడు.